# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తండాలకు మహర్దశ

**గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే**

**బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఖమ్మం సమగ్రాభివృద్ధి**

**ఎన్నికల ప్రచారంలో పువ్వాడ అజయ్‌కుమార్**



ప్రచారంలో అభివృద్ధి పనులను వివరిస్తున్న మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం, నవంబర్ 22: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తండాలకు మహర్దశ పట్టిందని, స్వయం పాలన దిశగా గిరిజనులు తండాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చారని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హర్యాతండా, బద్యాతండా, రాంక్యాతండా, పుఠానీతండా, సూర్యాతండా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలను జీపీలుగా మార్చుకోవడంతో తమ గ్రామాలను తామే పరిపాలించుకునే అవకాశం దక్కిందన్నారు. మన పాలనను మనమే చేపట్టుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో ఏకైక మండలంగా ఉన్న రఘునాథపాలేన్ని అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్ది ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్షతో ఉన్నట్లు చెప్పారు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఎమ్మెల్యేగా, మంత్రిగా వచ్చిన నిధులన్నీ మండల అభివృద్ధికే కేటాయించానన్నారు. ఈ ఎన్నికల్లోనూ మరో అవకాశం అందించి గెలిపిస్తే రఘునాథపాలేన్ని జిల్లాకే ఆదర్శవంతం చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాళోతు ప్రియాంక, మండల అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, ఆయా తండాల సర్పంచ్‌లు, మండల నాయకులు మద్దినేని వెంకటరమణ, నాయకులు మందడపు సుధాకర్, నర్సింహారావు, వైస్ ఎంపీపీ గుత్తా రవి, పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు పాల్గొన్నారు.





రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్, అజయ్‌కుమార్ ప్రచారంలో పాల్గొన్న గులాబీ సైన్యం

# గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ఖమ్మం సిటీ, నవంబర్ 22: నిరుపేద గర్భిణులకు పౌష్టికాహార ప్యాకెట్లను పల్లా కిరణ్‌కుమార్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం చర్చి కాంపౌండ్ ప్రాంతంలో దివంగత పల్లా జాన్ రాములు జయంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు కిరణ్ పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం గర్భిణులకు మథర్ హార్లిక్స్, ప్రొటీన్స్ కలిగిన బిస్కెట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి జాన్ రాములు ఆశయాల మేరకే పేదలకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.

## NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Shaik Shakila,** W/o Sharif, aged 41 years; **Occ:** House wife; R/o: Pullayya Banjar Road, Mutyallmma Bazar, Kallur village and mandal, Khammam district, is creating mortgage against her property shown below as security for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

Iron sheet roofed house bearing H.No.3-199 in a plinth area of 240 Sq.feet in Sy.No.493/AA/A to an extent of 242 Sq.yards situated at village & GP, Kallur mandal, Khammam district, bounded by: **East:** Place of Mohammad Azam Ali **West :** Gramapanchayath Road **North :** House of Shaik Hussain Bee **South :** House of Mohammad Mogala

**P.GANESH BABU**
ADVOCATE, KOTHAGUDEM.
CELL : 9849246278

Kothagudem
Dt:18-11-2023

## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మాలోత్ తార,** W/o : **బాలు, వయస్సు** : 42 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : చెరువుకొమ్ముతండా గ్రామం, వేపకుంట్ల, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలము, వేపకుంట్ల రెవిన్యూ పరిధిలోని చెరువు కొమ్ముతండా గ్రామ పంచాయితీ పరిధిలో నందు గల R.C.C. Roof House నెం. 2-15 విస్తీర్ణము : 254-02 చ||గ|| = 212-39 చ||మీ||, Assessment No. 115, R.C.C. Roof House బిల్డప్ ఏరియా : 330-75 చ||అ||, A.C. Sheet Roof House బిల్డప్ ఏరియా : 269-50 చ||అ||, A.C. Sheet Toilet విస్తీర్ణం : 54-00 చ||అ|| శానిటరీ సమస్త ఫిట్టింగ్స్, **డాక్యుమెంట్ నెం. 4367/2023** గల అట్టి ఈ స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** మాలోత్ భద్రు గారి గృహము, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : మాలోత్ మల్ల గారి గృహము, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు.

**దండా సుధాకర్‌రావు**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

**అభివృద్ధి కొనసాగేందుకు అజయ్‌ను గెలిపించండి**

**బీఆర్ఎస్ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ**

# హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మం



ఇంటింటి ప్రచారంలో వసంతలక్ష్మి, మేయర్ నీరజ



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆర్‌జేసీ కృష్ణ



కోయచలకలో ప్రచారం చేస్తున్న హరిప్రసాద్

ఖమ్మం, నవంబర్ 22: హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, దీనికి సీఎం కేసిఆర్ సహకారం, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కార్యదక్షతే కారణమని బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 30న జరుగనున్న ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నియోజకవర్గ అభ్యర్థి అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం నగరంలోని 29వ డివిజన్ అధ్యక్షుడు యర్రా అప్పారావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవీ ప్రసన్నకృష్ణ ఆధ్వర్యంలో ఆయా డివిజన్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను మరలా గెలిపించాలని కోరారు. ప్రచారంలో డివిజన్ల నాయకులు మాతంగి అనీల్, అద్దంకి శివ, బాస సైదులు, ధర్మారపు వెంకన్న, నారపోగు వెంకటేశ్, బడే సాహెబ్, పాక సాయి, ఆలస్యం చిన్న రవి, అశోక్, హుస్సేన్ సాహెబ్, కనకం భద్రయ్య, దేవర వెంకన్న, యాదయ్య, కన్నం రమేశ్, శనిగరం ఉప్పలయ్య, బొల్లేపల్లి విజయ్, బాల్దే నాగేశ్వరరావు, తొగరు భాస్కర్, కాల్వొడ్డు శ్రీను, గోగె నాగులు, వెంకన్న, అజ్జు, సత్యనారాయణ, బుచ్చిబాబు, రవిశంకర్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం, నవంబర్ 22: బీఆర్ఎస్ నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకే ఓటెయ్యాలని కోరుతున్నారు. ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కోయచలకలో సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు తోట వెంకట్, చెరుకూరి భిక్షమయ్య ప్రచారం చేశారు. 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్రా యల్లయ్య ఆధ్వర్యంలో చిలుమూరు కోటి, కుర్రా మాధవరావు, కేరాజు, శంకర్ ప్రచారం నిర్వహించారు.

**ఇంటింటి ప్రచారంలో వసంతలక్ష్మి**

ఖమ్మం, నవంబర్ 22: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో బుధవారం 26 డివిజన్‌లో మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్‌చార్జి కొల్లు పద్మ, సల్మా, డివిజన్ పాల్గొన్నారు.

## మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

### WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

### WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one Ogirala **Seetharamaiah,** S/o: Narayana, aged 51 years; **Occ:** Agriculture; R/o : 3-1, Marlapadu village, Vemsur mandal, Khammam district, is creating mortgage against her property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

Vacant House site to an extent of 181.5 Sq.yards bearing Sy.No. 1729/AA/AA/A/1, situated at Marlapadu village, Vemsur mandal, Khammam district, bounded by: **East:** Land of Dandi Mahalxmi-18 feet. **West :** Remaining Land of Vendor-18 feet. **North :** 18 feet wide road. -90 feet **South :** Remaining Land of Vendor-90 feet.

**P.GANESH BABU**
ADVOCATE, KOTHAGUDEM.
CELL : 9849246278

Kothagudem
Dt:18-11-2023

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖమ్మం, నవంబర్ 22: సీఎం కేసీఆర్ కరీంనగర్ సభలో ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ చార్జీలను తీసివేస్తామని ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ బీఆర్‌టీయూ టాటూ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భుదవారం ఖమ్మంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను గుర్తించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని, మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, టాటూ నగర అధ్యక్షుడు వేమా సిల్వారాజ్, నాయకులు దుర్గాప్రసాద్ గుప్తా, షేక్ జానిమియా, మైసా ఆంజనేయులు, వీరారెడ్డి, షేక్ సలీం, కుక్కల రామకృష్ణ,, బాలకృష్ణ, నాయుడు, పాపయ్య, జానీ, సలీం ఆటో కార్మికులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో కార్మికులు

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616